## ఇద్దరు భార్యలుంటే హిట్

హీరోకు ఇద్దరు భార్యలు వుండేటట్లు నేను ఇప్పటి వరకు తీసిన చిత్రాలన్నీ హిట్లే; అందువల్ల నాగార్జున ప్రక్కన హీరా, టాబూ నటిస్తున్న `ఆవిడా... మా ఆవిడే' చిత్రం కూడా తప్పకుండా విజయవంతమై తీరుతుందని దర్శకుడు ఇవివి. సత్యనారాయణ చెప్పారు. న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్, క్రైస్ట్‌చర్చ్, క్వీన్‌స్టోన్ వంటి ప్రదేశాలలో ఈ చిత్రంలోని పాటలు చిత్రీకరించాం. ఫస్ట్‌టైం నేను `డాల్బీ' రికార్డింగ్ సిస్టమ్ చేస్తున్న చిత్రమిది. నిర్మాతలు మురళీమోహన్, కిషోర్ కూడా ఖర్చుకు వెనుకాడ కుండా సహకరించారు. ఈ చిత్రం నాగార్జునతో తనకు హేట్రిక్ అయ్యి తీరుతుందని ఇవివి విశ్వాసం వ్యక్తం చేశారు.

### `మా' కార్యాలయం ప్రారంభించిన అక్కినేని

మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ (మా) నూతన కార్యాలయాన్ని హైదరాబాద్ ఫిలిం నగర్‌లో అక్కినేని నాగేశ్వరరావు ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. `మా' సంస్థకు గౌరవ ఛైర్మన్‌గా అక్కినేని నాగేశ్వరరావును ఎన్నుకున్నారు. డాక్టర్ ప్రభాకరరెడ్డి మరణించడంతో ఆయన స్థానంలో ఉపాధ్యక్షుడిగా నటుడు ఎవిఎస్‌ను చిరంజీవి ప్రతిపాదనపై నియమించారు. `మా'కు ప్రస్తుతం కృష్ణ అధ్యక్షుడు. హైదరాబాద్‌లో సినీ పరిశ్రమ స్థిరపడడానికి ఏంచేయడానికైనా తాను సిద్ధమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఘనమైన వాగ్దానం చేశారు.

### మాజంట కన్నులపంట

నేపాలీ సుందరి మనీషా కొయిరాల, అమితాబచ్చన్‌లు కలిసి `లాల్ బాద్‌షా' చిత్రంలో నటిస్తున్నారు. వయస్సు మళ్లిన అమితాబ్‌తో మనీషా కలసి నటించడాన్ని ఆమె అభిమానులు జీర్ణించు కోలేక పోతున్నారు. ఈ విషయాన్ని విలేఖరులు మనీషా వద్ద ప్రస్తావిస్తే అభిమానులు అపోహ పడుతున్నారు. ఈ చిత్రం విడుదలయ్యాక అమితాబ్, నేను ఎంతో చూడచక్కని జంటగా మెప్పు పొందుతామని చెప్పింది.

## పది భాషల్లోకి దేవి డబ్బింగ్

సుమంత్ ఆర్ట్ ప్రొడక్షన్స్ పతాకంపై ఎం.ఎస్.రాజు నిర్మించే దేవి అనే చిత్రాన్ని 10 భాషల్లో డబ్ చేస్తున్నారు. ఈ చిత్రంలో 15 నిమిషాల స్పెషల్ ఎఫెక్ట్ కోసం కోటి రూపాయలు ఖర్చు పెట్టినట్లు నిర్మాత చెప్పారు. ఈ చిత్రంలో రెండు పాములు ప్రత్యేక పాత్రలు పోషిస్తాయి. ఖర్చుకు వెనుకాడ కుండా 5 కోట్ల వరకు వ్యయం చేశారట. కోడి రామకృష్ణ దర్శకత్వంలో తయారయ్యే ఈ చిత్రంలో ప్రేమ, నిజ్గూ, వనిత, అబూసలీమ్, బాబూమోహన్, షావుకారు జానకితో పాటు భానుచందర్ ఒక ప్రత్యేక పాత్రలో కనిపిస్తారు.

## వన్‌ఇన్ త్రీ విజయశాంతి

డబ్బింగ్ చిత్రాలు విజయవంతమై నిర్మాతగా నిలదొక్కు కొన్న దాసరి నాగేశ్వరరావు, విజయశాంతితో ఒక త్రిభాషా చిత్రం తీస్తున్నారు. ఈ చిత్రానికి అన్ని శాఖలూ తానే నిర్వహించే టి. రాజేందర్ దర్శకుడు. ఆయన కుమారుడు కురలరసన్ ఈ చిత్రంలో ఒక ప్రత్యేక పాత్ర పోషిస్తున్నారు. డిటిఎస్. సౌండ్ సిస్టమ్‌తో 70 ఎంఎంలో తయారయ్యే ఈ చిత్రంలో అద్భుతమైన గ్రాఫిక్ వర్క్స్ వుంటాయట. ఈ చిత్రానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు నాగేశ్వరరావు చెప్పారు.



హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సన్నపరెడ్డి దశరథరామిరెడ్డి కుమారుడు ద్వారకనాథ్; పల్లమాల, పెల్లేటి వెంకటకృష్ణారెడ్డి కుమార్తె ఆరతి. వీరి వివాహం 20వ తేదీ మద్రాసులో జరిగింది

## `ఫ్యామిలీ ఫ్లేవర్ వదలను'

శోభన్ బాబు వలె మహిళల్లో ఫాలోయింగ్ ఉన్న నటుడు జగపతిబాబు; ఈ మధ్య మీరుఒకే తరహా చిత్రాల్లో నటిస్తున్నారని ఆయన్ను ప్రశ్నిస్తే... జవాబుగా... త్వరలోనే తాను కొన్ని వెరైటీ చిత్రాలను ఎంపిక చేసుకొని ప్రేక్షకులకు మొహం మొత్త కుండా మొనాటనీ బ్రేక్ చేస్తానన్నారు. అందువల్లే పాత్రల ఎంపికలో, కథల విషయంలో ఆచితూచి అడుగు వేస్తున్నానిప్పుడు. నా ఇమేజ్, ఫాలోయింగ్ అనేది ఖచ్చితంగా అడ్వాంటేజ్! ఫ్యామిలీ హీరో అనే అభిమానంలో నుంచే కదా నా ఆడియన్స్ వచ్చారు. అందువల్ల ఏనాడూ ఫ్యామిలీ అనే ఫ్లేవర్‌కి దూరం కానన్నారు. `పెళ్లిపందిరి' చిత్రంలో అమాయకుడైన వ్యక్తి పాత్ర పోషిస్తున్నాను. ప్రేక్షకులు ఆదరిస్తారనే తనకు నమ్మకం ఉందన్నారు.

### కొత్తవాళ్లకు ఛాన్స్ ఇస్తే మంచి సినిమాలు

ఎస్వీ కృష్ణారెడ్డి దర్శకత్వంలో తయారయ్యే మనీషా చిత్రాలకు దివాకర్‌బాబు రెగ్యులర్ రచయిత. ఈ మధ్య హైదరాబాద్‌లో కొత్త ఇల్లు కట్టుకొని విలేఖరులతో ముచ్చటించాడు. తెలుగు సినిమాలకు కథల కొరత వుందనడం పొరపాటు. సినిమా రంగంలోనే కాదు; బయట కూడా చాలామంది రచయిత లున్నారు. కాని కొత్త వాళ్లకు అవకాశమివ్వరు. వాళ్లు ప్రూవ్ చేసుకొంటేగాని మంచి సినిమాలు రావు. అలా కాకుండా కొత్త వాళ్లకు అవకాశ మివ్వాలి. అవకాశ మిస్తే కొత్త రచయితలు సిన్సియర్‌గా వ్రాస్తారని వివరించారు. వచ్చే ఏడాది ఒక చిత్రానికి దర్శకత్వ బాధ్యతలు నిర్వహిస్తానని దివాకర్‌బాబు చెప్పారు. జూబ్లీ హిల్స్‌లో తన ఇంటికి `అక్షరాలయం' అని ఈ రచయిత పేరు పెట్టుకొన్నారు.

### సునీల్‌శెట్టితో ఐశ్వర్య ప్రేమలో పడిందా?

ప్రపంచ సుందరి మనసు దోచడమంటే సామాన్య విషయమా? ఐశ్వర్యరాయ్ నటించిన సినిమాలన్నీ వరుసగా ఫ్లాప్ అయిపోతున్నాయి. హమ్‌పాంచ్ ఏక్ దిలోకే' చిత్రంలో సునీల్ శెట్టితో కలసి నటించి నప్పటి నుంచి అతనిపై ఐశ్వర్య ప్రత్యేక అభిమానాన్ని పెంచుకొన్నది. మా ఇదరిది `మంగుళూరు': కాస్త క్లోజ్‌గా వుంటే తప్పేమి టంటున్నది.

### పరుచూరి కుమార్తె వివాహం

పరుచూరి బ్రదర్స్ ఇద్దరిలో చిన్నవాడైన గోపాలకృష్ణ ఆఖరి కుమార్తె హరిప్రియ వివాహం డిసంబర్ 14 తేది కళ్యాణ్ ప్రసాద్‌తో హైదరాబాద్‌లో వైభవంగా జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీ సమేతంగా విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

## రాజశేఖర్‌తో స్పర్థలేదు

హీరో రాజశేఖర్‌కు ఇంతకు మునుపు సాయి కుమార్ గాత్రదానం చేసేవారు. సాయికుమార్ గొంతువల్ల రాజశేఖర్ పలికే డైలాగులకు ప్రత్యేకమైన గుర్తింపు వచ్చింది. సాయికుమార్ హీరోగా బిజీ అయ్యాక రాజశేఖర్‌కు డబ్బింగ్ చెప్పడం మానెయడంతో, ఆయన చిత్రాలు ఫెయిలి కావడం మొదలెట్టాయి. రాజశేఖర్, సాయికుమార్‌కు మధ్య ఏదో గొడవ జరిగి ఆయనకు డబ్బింగ్ చెప్పడం మానివేశారన్న విమర్శకు, ఇటీవల సాయికుమార్ వివరణ ఇచ్చాడు. మా మధ్య ఎటువంటి విభేధాలు లేవు. రాజశేఖర్ గొప్ప నటుడు; ఆయన, నేను కలసి చాలా చిత్రాలు చేశాం. కొన్నిసార్లు నాకు నిర్మాతలు పారితోషికం ఇవ్వకపోతే ఆయనే నాకు పే చేసేవారు. ఆయన నాకు క్లోజ్ ఫ్రండ్. మా మధ్య స్పర్థలనేవి కేవలం అపోహలు మాత్రమేనని

పిల్లలు లేనివారికి సదావకాశం
ప్రత్యేక చికిత్సలయిన
SPERM Processing మరియు I.U.I.లు
ఆధునిక పద్ధతిలో ప్రారంభించబడినవి.
సంప్రదించుటకు: Dr. T.లక్ష్మి M.B.B.S. DGO
15/30, బృందావనము, పెట్రోలుబంకు రోడ్డు, నెల్లూరు.

WORLD CLASS QUALITY FROM A WORLD CLASS COMPANY
KING AMONG CEMENTS



ISO 9002
COMPANY
Priya
53 GOLD
MEGA CEMENT
A Quality Product of PRIYADARSHINI CEMENT LIMITED

